పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ రావాలి

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- ఆత్మకూరులో ప్రచార యాత్రకు జన ప్రభంజనం
- గజమాలలు, హారతులతో బ్రహ్మరథం పట్టిన పట్టణ వాసులు




ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, బుడ్డా శేషారెడ్డి, అహ్మద్ హుసేన్‌ను గజమాలలతో సత్కరిస్తున్న అభిమానులు, గౌడ్ సెంటర్‌లో సభకు భారీగా తరలివచ్చిన జనసమూహంలో ఓ భాగం

ఆత్మకూరు: 'ఈ ఎన్నికలు మీవి.. ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలి. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా, సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది' అని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గౌడ్ సెంటర్, నంద్యాల టర్నింగ్, కొత్తపేట మసీదు, అమ్మవారిశాల సమీపంలో నిర్వహించిన బహిరంగ సభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణంలో తన ఎన్నికల ప్రచార రోడ్‌షో చూస్తుంటే తన విజయం తథ్యమని, భారీ మెజార్టీతో విజయం వస్తుందన్న నమ్మకం ఉందన్నారు.

టీడీపీ మాటలు నమ్మి మోసపోవద్దు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చే తప్పుడు హామీలకు ప్రజలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే శిల్పా సూచించారు. 2014లో ఎన్నికల సమయంలో ఎన్నో తప్పుడు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. అప్పట్లో రైతులకు రుణమాఫీ చేస్తానని, పొదుపు రుణాలు మాఫీ చేస్తానని, మహిళలు బ్యాంకుల్లో కుదువ పెట్టిన బంగారు రుణాలను మాఫీ చేస్తానని, ఉద్యోగాలు కల్పిస్తానని మాయ మాటలు చెప్పాడన్నారు. మళ్లీ మోసపూరిత హామీలతో సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజల నెత్తిన టోపీ పెట్టేందుకు సిద్ధమయ్యాడన్నారు. 99 శాతం సంక్షేమ పథకాలను అందించిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి కావాలా, అబద్ధాల హామీలు ఇచ్చే చంద్రబాబు కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ఎన్నికల కంటే ముందు పాదయాత్రలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారన్నారు.

బూతులు మాట్లాడే నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పండి

బూతులు మాట్లాడే బూతు రాజాలకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే శిల్పా పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో తనను, తన కుమారుడు శిల్పా కార్తీక్‌రెడ్డిని తిట్టడమే ధ్యేయంగా పెట్టుకున్నారని, అభివృద్ధిపై మాట్లాడడం లేదన్నారు. టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి తాను చేసిన అభివృద్ధి కనిపించదా అని ప్రశ్నించారు.

మరింత అభివృద్ధి చేస్తాం

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిత్యం వహించే పులివెందుల తరహాలో ఆత్మకూరుతో పాటు శ్రీశైలం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తనయుడు శిల్పా కార్తీక్‌రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో తన తండ్రిని భారీ మెజార్టీతో గెలిపిస్తే తాము అభివృద్ధి మరింత చేస్తామన్నారు.

అధికారంలోకి వచ్చేది మళ్లీ వైఎస్సార్‌సీపీనే

రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి అన్నారు. ప్రజలు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డికి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలన్నారు. తన సోదడిలా దూషించడం తనకు రాదన్నారు.

శిల్పా అంటేనే అభివృద్ధి

శిల్పా అంటేనే అభివృద్ధి అని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ నాయకులు అహ్మద్‌హుసేన్ అన్నారు. ఆత్మకూరుకు మంచినీరు, మసీదులు, ప్రార్థనా మందిరాలు, దేవాలయాలకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఎంతగానో సహాయ సహకారాలు అందించాడన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకుడు హబీబుల్లా, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు సయ్యద్‌మీర్, రాజమోహన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రషీద్, నూర్‌మహ్మద్, మొమిన్, బైరాపురం షేక్‌మహబూబ్‌బాషా, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రమణారెడ్డి, జైకృష్ణ, శ్రీనివాసరెడ్డి, దర్గమ్మ, పార్వతి, సఫివ్న్, కరిముల్లా, వెంకటస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాలతో టీడీపీ చెలగాటం

ఆత్మకూరు: పేదల జీవితాలతో టీడీపీ చెలగాట మాడుతోందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆసరా, చేయూత లాంటి పథకాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈసీ అనుమతి కోసం ప్రయత్నిస్తే, టీడీపీ నాయకులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసి నిధులు విడుదల కాకుండా అడ్డుకున్నారని చెప్పారు. పేదలకు సంక్షేమ పథకాలను అందకుండా అడ్డుకోవడం తగదన్నారు. 14 ఏళ్ల పాటు సీఎంగా పనిచేసిన చంద్రబాబునాయుడి పాలనలో ఒక్కరూపాయి కూడా పేదల కుటుంబాలకు అందించలేదని, నేడు పేదలకు పథకాలు అందకుండా చేసి వారి జీవితాలతో ఆడుకుంటున్నాడన్నారు. ఈసీకి ఫిర్యాదు చేసి వలంటరీ వ్యవస్థను అడ్డుకోవడంతో పింఛన్ ఇవ్వకుండా చేశాడని, దీంతో రాష్ట్రంలో 70 మంది వృద్ధులు మృతిచెందారని చెప్పారు. వారి మృతికి చంద్రబాబునాయుడే కారణమన్నారు.

నిధులు జమ కాకుండా చంద్రబాబు కుట్ర

ఇంటింటికి సంక్షేమ పథకలతో పాటు ప్రస్తుతం 9,44,665 మంది విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న విద్యాదీవెన దాదాపు రూ.708.7 కోట్లు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయకుండా అడ్డుకున్నారని తెలిపారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రైతులకు అందాల్సిన రూ.1294 కోట్లు, మహిళా సాధికారికతలో భాగంగా అక్కాచెల్లెమ్మలకు అందించాల్సిన నిధులు రూ.18,750 కోట్లు, డ్వాక్రా మహిళలకు చెల్లించాల్సిన రూ.1839 కోట్లు చెల్లించకుండా చంద్రబాబునాయుడు అడ్డుకున్నాడన్నారు. ఇలా పేదలకు అందాల్సిన డబ్బులను అడ్డుకోవడంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కోర్టును ఆశ్రయించాడని చెప్పారు. కోర్టు ఆ నిధులను మంజూరు చేయాలని ఆదేశించిందని తెలిపారు. అయితే ఎన్నికల కమిషన్‌కు టీడీపీ నాయకులు ఫిర్యాదు చేయడంతో ఈ నిధులన్నీ ఈసీ ద్వారా నిలిపివేయడం దారుణమన్నారు. పేదలు పథకాలు అందాలంటే వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషిరెడ్డి, శిల్పా కార్తీక్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు హబీబుల్లా, కో ఆప్షన్ సభ్యులు రషీద్, నూర్ అహ్మద్, మునీర్‌బాషా, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

మల్లన్న సేవలో కర్ణాటక హైకోర్టు జడ్జి



కర్ణాటక హైకోర్టు జడ్జితో ఆలయ అధికారులు, అర్చకులు

ఆత్మకూరు : శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామి వార్లను శుక్రవారం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి బసవరాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో వేదపండితులు వారికి ఆశీర్వచనాలు పలుకగా, దేవస్థానం తరపున అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

మహానందీశుడికి పల్లకోత్సవం



మహానందిలో పల్లకీసేవ నిర్వహిస్తున్న దృశ్యం

మహానంది: మహానందిలో శుక్రవారం రాత్రి పల్లకీ సేవ వైభవంగా జరిగింది. ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, అర్చకులు మహానందీశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. స్థానిక అలంకార మండపంలో పల్లకీలో కొలువైన స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాకారాల్లో ఉత్సవం వైభవంగా జరిగింది.

మహానందిలో భక్తుల సందడి

మహానంది ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. అక్షయ తృతీయను పురస్కరించుకుని, సెలవు రోజులు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు శ్రీ కామేశ్వరీదేవి, శ్రీ మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు.

క్లుప్తంగా

వైభవంగా మేరిమాత తిరునాల

నందికొట్కూరు: శ్రీ ఆరోగ్యమాత కరుణ అందరిపై ఉందని ఉమ్మడి కర్నూలు జిల్లా ఆర్‌సీఎం చర్చి మేత్రాసన బిషప్ గోరంట్ల జ్ఞానేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని నందికొట్కూరు విచారణ పరిధిలో ఆర్‌సీఎం చర్చి ఆవరణలో మేరిమాత తిరునాల వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఫాదర్ కేడీ జోసఫ్, సహాయక ఫాదర్ బాల ఏసు తదితరులు ప్రార్థనలో పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

కొత్తపల్లి: మండలంలోని అన్ని పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని పాటించాలని ఎస్‌ఐ హరిప్రసాద్ సూచించారు. ఎన్నికల సమయంలో ఏవిధంగా నడుచుకోవాలన్న విషయాలపై సూచనలు జారీ చేశామని తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్లో నాయకులకు, కార్యకర్తలకు ఎన్నికల నియమాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 13న ఎన్నికల బూత్‌లవద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. నాయకులు గాని, కార్యకర్తలుగాని ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రామ సచివాలయాలకు వీల్‌చైర్లు

కొత్తపల్లి: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలకు వీల్‌చైర్స్ అందజేసినట్లు ఎంపీడీఓ జవహర్‌బాబు శుక్రవారం తెలిపారు. మండలంలో 11 గ్రామ సచివాలయాలు ఉన్నాయన్నారు. అందులో 9 గ్రామ సచివాలయాలకు అవసరాల నిమిత్తం వీల్ చైర్స్‌ను గ్రామ పంచాయతీ నిధుల కింద కొనుగోలు చేసి ఇచ్చామన్నారు. ఇందులో 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కూడా ఉన్నాయన్నారు. ఈ వీల్ చైర్స్‌ను నడవలేనివారు, వికలాంగులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సర్పంచ్ లక్ష్మమ్మ మృతి తీరని లోటు



సర్పంచు లక్ష్మమ్మ పార్థీవ దేహం వద్ద నివాళులర్పిస్తున్న బైరెడ్డి మల్లికార్జున రెడ్డి

జూపాడుబంగ్లా: మండలంలోని తరిగోపుల గ్రామానికి చెందిన సర్పంచు లక్ష్మమ్మ (70) మృతి తీరని లోటని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి మల్లికార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం తరిగోపుల గ్రామానికి చేరుకొని మృతురాలి పార్థీవ దేహంపై పూల మాల ఉంచి నివాళ్లులర్పించారు. అనంతరం ఆమె కుమారుడు బాలస్వామిని పరామర్శించారు. నాయకులు లాయర్ వెంకటరెడ్డి, చిన్న క్రిష్టారెడ్డి, నాగేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, జయశేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో గొడవలు సృష్టిస్తే ఉపేక్షించం

పాములపాడు: సార్వత్రిక ఎన్నికల్లో గొడవలు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణ్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో మండలంలోని అన్ని పార్టీల రాజకీయ నాయకులు, రౌడీషీటర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎక్కడా ఘర్షణలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఐ అశోక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పీవీ రావు సేవలు మరవలేనివి



పీవీ రావు చిత్ర పటం వద్ద జోహార్లు అర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

నందికొట్కూరు: మాలల ఆశా జ్యోతి పీవీ రావు సేవలు మరవలేనివని మాలమహానాడు డివిజన్ అధ్యక్షులు శివప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మాలమహానాడు కార్యాలయంలో మాలమహానాడు వ్యవస్థాపకులు పీవీ రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి మాలమహానాడు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పుల్లన్న, మధు, అజయ్, విల్సన్, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లవరంలో చోరీ

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో గురువారం రాత్రి తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మరియదాసు అనే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు పడి తులన్నర బంగారు, రూ.10వేల నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బ్రాహ్మణకొట్కూరు పోలీసులు తెలిపారు.

నేడు ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

వెలుగోడు: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ లాలం రమేష్ తెలిపారు. సమావేశానికి శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డాశేషా రెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు హాజరవుతున్నారని చెప్పారు. ఆర్యవైశ్యులు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముస్లింల సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం



మాట్లాడుతున్న డీఎస్ హబీబుల్లా



ఆంజనేయపురంలో ప్రచారం చేస్తున్న శిల్పా భువనేశ్వరరెడ్డి

మహానంది: రాష్ట్రంలోని ముస్లిం, మైనార్టీల సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారుడు, శ్రీశైలం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు డీఎస్ హబీబుల్లా అన్నారు. బండిఆత్మకూరులో శుక్రవారం రాత్రి ముస్లిం మైనార్టీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. తండ్రి బాటలో పయనిస్తూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ముస్లింలకు గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్రస్థాయిలో ఎన్నో పదవులు ఇచ్చారన్నారు. టీడీపీ, జనసేన కూటమి వల్ల ముస్లింలకు నష్టం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచ్ అవుటాల నాగేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకుడు బి.మస్తాన్, బాబురెడ్డి, ముల్లా ఆయుబ్, ఖాజా మొహిద్దీన్, కలాం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దు

అధికారం కోసం మాయమాటలు చెబుతున్న టీడీపీ అధినేత చంద్రబాబును నమ్మితే అందరం మోసపోవాల్సిందేనని వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ సీనియర్ నేత శిల్పా భువనేశ్వరరెడ్డి అన్నారు. గాజులపల్లె మజరా గ్రామాలైన ఆంజనేయపురం, బసవాపురం గ్రామాల్లో శుక్రవారం కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గాజులపల్లె కిట్టుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల వారికి అండగా నిలిచే శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



పాత ముచ్చుమర్రిలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి, డాక్టర్ బైరెడ్డి ఉషారాణి



నెహ్రూనగర్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి

దారా సుధీర్‌ను గెలిపిద్దాం

సాక్షి నెట్‌వర్క్: నందికొట్కూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పగిడ్యాల మండలంలోని పాత ముచ్చుమర్రిలో నాయకులు డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డి, డాక్టర్ బైరెడ్డి ఉషారాణి, డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. నందికొట్కూరు పట్టణంలోని హాజీ నగర్‌లో ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, కొత్తపల్లి మండలం సింగరాజుపల్లెలో నాగంపల్లి సొసైటీ మాజీ చైర్మన్ మద్దిరాల రామసుబ్బారెడ్డి, గువ్వలకుంట్లలో జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, పాములపాడు మండలం క్రిష్ణారావు పేటలో పార్టీ మండలాధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి, నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరులో నాగభూషణంరెడ్డి, తాతిరెడ్డి, జూపాడుబంగ్లా మండలంలో నాయకులు నాగిరెడ్డి, వెంకటరమణ, క్రిష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆపార్టీ కార్యకర్తలు ప్రచారం చేశారు.



జీరవోలులో ప్రచారం చేస్తున్న ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు చరణ్‌తేజ



హజీనగర్‌లో ప్రచారం చేస్తున్న ఉర్దూ అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షుకూర్



బొల్లవరంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తూడిచెర్ల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సింగరాజుపల్లె ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



గువ్వలకుంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం



బానకచెర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చంద్రబాబు మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

- గతంలో హామీలు ఇచ్చి విస్మరించిన టీడీపీ
- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్‌తో కలసి ఎన్నికల ప్రచారం



సుంకేసులలో ప్రజలకు అభివాదం చేస్తున్న దారా సుధీర్, చిత్రంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



చెరుకుచెర్ల గ్రామంలో రోడ్ షో నిర్వహిస్తున్న దృశ్యం

మిడుతూరు: 14 ఏళ్ల రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరించారని, మళ్లీ అబద్ధపు హామీలతో మీ ముందుకు వస్తున్నారని.. నమ్మి మోసపోవద్దని ఏపీ శాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పీరుసాహెబ్ పేట, వీపనగండ్ల, తిమ్మాపురం, బైరాపురం, చెరుకుచెర్ల, సుంకేసుల, జలకనూరు, అలగనూరు, రోళ్లపాడు, తలముడిపి గ్రామాల్లో నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చెరుకుచెర్ల గ్రామంలో ఉపసర్పంచ్ పేరెడ్డి నారాయణరెడ్డి, సుంకేసుల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కురువ వెంకటరాముడు, గాయత్రి ట్రావెల్స్ అధినేత భరత్ శర్మ ఆధ్వర్యంలో బాణసంచా పేలుస్తూ, డ్రోన్ కెమెరాలతో రంగు, రంగు కాగితాల చల్లుతూ ఘనస్వాగతం పలికారు. సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో డ్వాక్రా మహిళలు, రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి మోసగించారని, పసుపు, కుంకుమ పేరుతో లబ్ధి పొందాలని చూస్తే మహిళలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. మళ్లీ సూపర్ సిక్స్ పథకాలతో ఎన్నికలలో లబ్ధి పొందేందుకు అబద్ధపు హామీలతో అధికారం చేజిక్కించుకోవడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. ఐదేళ్ల పాలనలోనే సీఎం జగన్ మోహన్ రెడ్డి రెండేళ్ల కరోనాను సమర్థవంతంగా ఎదుర్కొంటూనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా వివక్షత లేకుండా వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు, పింఛన్లు అందజేశారని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా దారా సుధీర్‌ను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

టీడీపీ నేతల సొంత గ్రామాల్లోనే ఆపార్టీకి ఓట్లు పడవు

నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి సొంత గ్రామం ముచ్చుమర్రి, నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి స్వగ్రామం అల్లూరు, నందికొట్కూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి సొంతూరు బ్రాహ్మణకొట్కూరులో ఆ పార్టీకి ఓట్లు పడే పరిస్థితి లేదన్నారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌కు భారీ మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

జగనన్నతోనే సంక్షేమ రాజ్యం

అవినీతి రహిత సంక్షేమ రాజ్యం మళ్లీ కావాలంటే సీఎం జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. వైద్యుడిగా సేవలందించిన తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే తనయుడు చంద్రమౌళి, జెడ్పీటీసీ సభ్యుడు పర్వత యుగంధర్‌రెడ్డి, ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, నందికొట్కూరు పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, పీరుసాహెబ్ పేట సహకార సొసైటీ అధ్యక్షుడు నాగ తులసిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబిరసూల్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మురళీ మోహన్‌రెడ్డి, తువ్వా శివరామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, సర్పంచ్‌లు భారతి, పేరెడ్డి వెంకటరామిరెడ్డి, నాగస్వామిరెడ్డి, కృష్ణవేణి, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ హరిసర్వోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల కష్టాలు తెలిసిన సీఎం జగనన్న



వైఎస్సార్‌సీపీలో చేరిన 4వ వార్డు టీడీపీ నాయకులు

నందికొట్కూరు: పేదల కష్టాలు తెలిసిన గొప్ప వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 4వ వార్డులో టీడీపీ నుంచి పుల్లన్న, చంద్ర, రవి, సంజీవ, లక్ష్మన్న, వంశీ, భవానీ, సుబ్బన్న, శివ, శ్రీనివాసులు, ఉస్మాన్, భాస్కర్, మన్సూర్, ప్రదీప్‌తో పాటు 40 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, నాయకులు బోయ శేఖర్, వెంకటేశ్వర్లు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీలోకి ఆటో యూనియన్ నాయకులు



కొణిదేల ఆటో యూనియన్ నాయకులను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న గ్రామ నాయకులు

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వంగాల ప్రతాపరెడ్డి, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, అయ్యన్నల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఆటో యూనియన్ నాయకుల 50 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరాయి వారు మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కే.రమణ, పుల్లయ్య, సుధాకర్, రవి, వెంకటేశ్వర్లు ఉన్నారు. వీరికి వైఎస్సార్‌సీపీ నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ నాయకులు విష్ణురెడ్డి, మధురెడ్డి, గోవుల శేషన్న, కొంగర గ్రానైట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

వెలుగోడు: ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేదే లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలో పోలీసుల కవాతు నిర్వహించారు. సోమవారం పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని కోరారు. పోలింగ్ రోజున ప్రజాస్వామ్యానికి, ఓటర్లకు ఆటంకాలు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, గుంపులు గుంపులుగా ప్రజలు గుమికూడరాదన్నారు. సీఐ నాగభూషణం, యస్.ఐ భూపాలుడు పాల్గొన్నారు.